నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల
కుమ్రం భీం ఆసిఫాబాద్

మంగళవారం 4 జూలై 2023
TUESDAY, JULY 4, 2023
MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD
పేజీలు PAGES : 12




కెరమెరి : రైతులకు పోడుభూమి పట్టాలు అందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోలక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు



పోడు పట్టాలు అందుకున్న ఆనందంలో మహిళా రైతులు



పోడు పట్టా పాసు బుక్కు

# గిరిజనులకు స్వర్ణయుగం

## సీఎం కేసీఆర్ పాలనలోనే అడవిబిడ్డలకు న్యాయం

- రిజర్వేషన్‌ను పది శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దే
- ఎన్నికలప్పుడు వచ్చే వారి మాటలు నమ్మవద్దు
- దమ్ముంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో రూ. 4 వేల పింఛన్ ఇవ్వాలి
- హక్కుల కోసం అడిగితే గుర్రాలతో తొక్కించిన చరిత్ర మీది కాదా?
- రేవంత్‌రెడ్డి చంద్రబాబు ఏజెంట్.. దొంగ
- అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మళ్లీ గెలిపించాలి
- ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్
- చెన్నూర్‌లో ఎంపీ వెంకటేశ్‌నేతకాని, జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసి పోడు పట్టాలు పంపిణీ
- ఆసిఫాబాద్ జిల్లాలో ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి అందించిన జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి

.. మధ్యపేజీలో



చెన్నూర్ : పోడు పట్టాలు అందుకున్న రైతులతో కలిసి జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ నినాదాలు చేస్తున్న విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని

**సీఎం కేసీఆర్ పాలన** గిరిజనులకు స్వర్ణయుగంలాంటిదని ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పేర్కొన్నారు. సోమవారం చెన్నూర్ పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని 666 మంది గిరిజనులకు 1,190 ఎకరాలకు సంబంధించిన పోడు పట్టాలను పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని, జడ్పీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ అడవిబిడ్డల రిజర్వేషన్‌ను పది శాతానికి పెంచిన ఘనత తమదేనన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ. 4 వేల పింఛన్ ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్.. ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇక కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలుచోట్ల జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పోడు పట్టాలు అందజేశారు.

*- కుమ్రం భీం ఆసిఫాబాద్(నమస్తే తెలంగాణ)/ చెన్నూర్, జూలై 3*

# ఇంటి అనుమతులు ఈజీ..

టీఎస్ బీపాస్ అమలుతో తప్పిన తిప్పలు

.. మధ్యపేజీలో

- దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే పర్మిషన్
- మంచిర్యాల మున్సిపాలిటీలో 1994 దరఖాస్తులు
- అనుమతులిచ్చినవి 1547.. తిరస్కరించినవి 365..
- అండర్ ప్రాసెస్‌లో 36.. మిగిలినవి సింగిల్ విండో విధానంలో..
- బల్దియాకు రూ. 11.73 కోట్ల ఆదాయం



మంచిర్యాలలో టీఎస్‌బీపాస్ ద్వారా అనుమతులు పొంది నిర్మాణంలో ఉన్న భవనం

**ప్రభుత్వం మున్సిపాలిటీల్లో** టీఎస్ బీపాస్ అమలు చేస్తుండగా, భవన నిర్మాణ అనుమతులు తీసుకోవడం సులభతరమైంది. ఆఫీసుల చుట్టూ తిరగడం.. నెలల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేకుండా పోయింది. దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే సిబ్బంది పర్మిషన్ ఇచ్చేస్తున్నది. మంచిర్యాల బల్దియాలో 1994 మంది అప్లై చేసుకోగా, ఇందులో 1547లకు అనుమతులు ఇచ్చి.. 365 దరఖాస్తులను తిరస్కరించింది. మరో 36 అండర్ ప్రాసెస్‌లో ఉండగా (మరో 46 సింగిల్ విండో విధానంలో చేసుకున్న దరఖాస్తులు), ఈ ప్రక్రియ ద్వారా ఇప్పటి వరకు పురపాలక సంఘానికి రూ. 11.73 కోట్ల ఆదాయం సమకూరింది.

*- మంచిర్యాల టౌన్, జూలై 3*



వార్ధా నదిలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే కోనప్ప ఫ్లెక్సీకి జలాభిషేకం చేస్తున్న మహారాష్ట్ర వాసులు

..8లో

# 'మహా' సంబురం

వార్ధా నదిపై వంతెన నిర్మాణానికి నిధుల మంజూరుపై హర్షం